ఎడిటర్ :
మంచె శరత్ చంద్ర

సంపుటి : 13
సంచిక : 287

పేజీలు : 5 వెల రూ. 2/-

శనివారం
14 ఫిబ్రవరి 2026

PUBLISHED FROM :
HYDERABAD

AM న్యూస్
ప్రతిదినం ప్రత్యేకం
www.amnews7.com

## హైదరాబాద్‌పైనా కాషాయ జెండా ఎగరేస్తాం: బండి



ఏఎం న్యూస్, కరీంనగర్,ఫిబ్రవరి13: వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో హైదరాబాద్‌పై కాషాయ జెండా ఎగరవేస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఓవైసీ కళ్లలో ఆనందం కోసమే జీహెచ్ఎంసీని ముక్కలు చేశారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి పాలిట అదే మరణ శాసనం కాబోతోందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీ 30 డివిజన్లను కైవసం చేసుకుంది. దీనిపై కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. తెలంగాణలో తొలిసారి కరీంనగర్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరేశామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు పట్టించుకో లేదన్నారు. కాంగ్రెస్‌తో సంసారం చేస్తూ బీఆర్ఎస్‌కు కన్ను కొడుతున్న ఎంఐఎంను ప్రజలు చెంప చెళ్లుమన్పించారని చెప్పారు. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా కరీంనగర్‌ను అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ హవా

- అత్యధిక మున్సిపల్స్‌లో హస్తం పార్టీ హవా
- 64 మున్సిపాలిటీలతో ముందంజ
- 13 మున్సిపాలిటీలను దక్కించుకున్న బిఆర్ఎస్
- 7 కార్పోరేషన్లలో నాలుగింట కాంగ్రెస్ గెలుపు
- నిజామాబాద్, కరీంనగర్‌లో బిజెపి ఆధిక్యం
- కొత్తగూడెంలో సత్తా చాటిన సిపిఐ
- బోణీ కొట్టిన తెలంగాణ జాగృతి

2 లో



# ప్రజాభిమానమే విజయానికి కారణం

- అత్యధిక సీట్లు కట్టబెట్టినందుకు కృతజ్ఞతలు
- ఎక్స్ వేదికగా ఫలితాలపై సిఎం రేవంత్ స్పందన..
- మున్సిపల్ ఎన్నికల్లో భారీ విజయం..
- సిఎం రేవంత్‌కు ప్రియాంక అభినందన..

2 లో



## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి బలపడింది

- ఎక్కువ ఓట్లు.. సీట్లు సాధించుకోగలిగాం
- కరీంనగర్, నిజామాబాద్ కైవసం చేసుకుంటున్నాం
- ఫలితాలపై మీడియాతో రామచంద్రరావు



2 లో

## ప్రభుత్వంపై విశ్వాసం నింపిన ఫలితాలు

- 75 శాతం స్థానాల్లో విజయం ఆషామాషీ కాదు
- ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తాం: పిసిసి చీఫ్ మహేష్ కుమార్



2 లో

# అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం

- భవిష్యత్‌లో మరింత సమర్ధంగా పనిచేస్తాం
- బిఆర్ఎస్‌పై మాట్లాడిన వారి నోళ్లు మూయించాం
- డబ్బు, మద్యంతో విజయం సాధించిన కాంగ్రెస్
- సింగరేణిలో అక్రమాలను బయటపెట్టగలిగాం
- 750 వార్డులతో 30శాతానికి పైగా గెలిచాం
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

2 లో



### మున్సిపల్ ఫలితాల్లో

## కవిత సంచలనం

- వడ్డేపల్లి మున్సిపాలిటీ జాగృతి కైవసం
- ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కింద పోటీచేసి విజయం



2 లో

# మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ హవా

**ఏఎం న్యూస్, హైదరాబాద్,ఫిబ్రవరి 13:**
తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మొత్తం 116 మున్సిపాలిటీలలోని 2,582 వార్డుల్లో ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో 1,347 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో 64 మున్సిపాలిటీలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. ఇక బీఆర్ఎస్ 717 వార్డుల్లో గెలుపొందింది. దాంతో 13 మున్సిపాలిటీలను ఆ పార్టీ దక్కించుకుంది. బీజేపీ 261 వార్డుల్లో గెలుపొందారు. నారాయణపేట మున్సిపాలిటీని ఆ పార్టీ దక్కించుకుంది. స్వతంత్ర అభ్యర్థులు.. 256 వార్డుల్లో విజయం సాధించారు. 8 మున్సిపాలిటీల్లో మాత్రం ఏ పార్టీకి పూర్తి స్థాయి మెజార్టీ రాలేదు. దీంతో హంగ్ ఏర్పడింది. మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ద్వారా తెలంగాణ జాగృతి బోణీ కొట్టింది. అలాగే జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మద్దతుదారులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం గమనార్హం. ఏడు కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ నాలుగు స్థానాల్లో హవా కొనసాగించింది. నల్గొండ, రామగుండం, మంచిర్యాల కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ కూడా దాదాపుగా హస్తం పార్టీ ఖాతాలో పడే అవకాశం ఉంది. రెండు స్థానాల్లో బీజేపీ.. ఒక స్థానంలో ఇతరులు ఆధిక్యంలో ఉన్నారు. ఇందులో నిజామాబాద్, కరీంనగర్‌లో బిజెపి ఆధిక్యంలో ఉండగా, కొత్తగూడెంకార్పోరేషన్‌లో సిపిఐ ఆధిక్యంలో ఉంది. కార్పొరేషన్లలో బీఆర్ఎస్ ఖాతా తెరవకపోవడం గమనార్హం. ఏడు కార్పొరేషన్ల పరిధిలోని 412 డివిజన్ల నుంచి 2 వేల 225 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. రామగుండం కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయ పతాకం ఎగరవేసింది. రామగుండం కార్పొరేషన్‌లోని మొత్తం 60 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ 38 డివిజన్లలో విజయం సాధించింది. బీఆర్ఎస్ 13 స్థానాలకే పరిమితం అయింది. మంచిర్యాల కార్పొరేషన్‌ను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. మంచిర్యాల కార్పొరేషన్ లో మొత్తం 60 డివిజన్లు ఉండగా.. 39 డివిజన్లలో కాంగ్రెస్ ఆధిక్యం కనబర్చింది. 8 స్థానాల్లో బీఆర్ఎస్, 4 సీట్లలో బీజేపీ ఆధిక్యంలో ఉంది. కరీంనగర్ కార్పొరేషన్?లో బీజేపీ ఆధిక్యం కనబర్చింది. మొత్తం 66 స్థానాల్లో 29 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు ఆధిక్యంలో ఉండగా, 14 కాంగ్రెస్, 11 ఇతరులు, ఎంఐఎం 5, బీఆర్ఎస్ 7 డివిజన్లలో ఆధిక్యంలో ఉండటం గమనార్హం. కొత్తగూడెం కార్పొరేషన్‌లో కమ్యూనిస్టుల హవా నడిచింది. అయితే హంగ్ మాత్రం తప్పలేదు. కొత్తగూడెంలో 60 డివిజన్లకు గాను సీపీఐకి 22 స్థానాలు, కాంగ్రెస్‌కు 22 స్థానాలు దక్కాయి. మిగతా చోట బీఆర్ఎస్ 8, బీజేపీ, సీపీఎం చెరో స్థానం, స్వతంత్రులు ఆరు చోట్ల గెలిచారు. సీపీఐకి కేటీఆర్ అన్ కండిషనల్ ఆఫర్ ఇచ్చారు. బీజేపీ, కాంగ్రెస్ వైపు వెళ్లకుండా ఉంటే మద్దతిస్తామని.. మేయర్ సీటును కూడా సీపీఐకే ఆయన ఆఫర్ చేయడం విశేషం. బీఆర్ఎస్ ఆఫర్‌తో ఇప్పుడు బంతి సీపీఐ కోర్టులో ఉంది. నల్గొండ కార్పొరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అదరగొట్టింది. కాంగ్రెస్ 35 స్థానాల్లో విజయం సాధించింది. బీఆర్ఎస్ 10 స్థానాలు, బీజేపీ 02, స్వతంత్రులు ఒక స్థానంలో విజయం సాధించారు. నిజామాబాద్ కార్పొరేషన్‌లో స్పష్టమైన మెజారిటీ దిశగా బీజేపీ ముందుకెళుతోంది. మొత్తం 60 డివిజన్లకు గాను 30కి పైగా స్థానాల్లో బీజేపీ ఆధిక్యం కనబర్చింది. ఇప్పటికే 12 డివిజన్లలలో బీజేపీ గెలిచింది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ 30 డివిజన్లకు కౌంటింగ్ పూర్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ కార్పొరేషన్‌లో ఆధిక్యం కనబర్చింది. కాంగ్రెస్ పార్టీ 14 డివిజన్లలో గెలిచింది. బీఆర్ఎస్ 8 స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ నాలుగు, ఎంఐఎం ఒక స్థానం కైవసం చేసుకున్నాయి. 31 నుంచి 60 డివిజన్లకు సంబంధించిన కౌంటింగ్ కొనసాగుతుంది.

## ముగిసిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు

**అధికార కాంగ్రెస్‌కు పోటీ ఇచ్చిన బిఆర్ఎస్**
**అత్యధిక స్థానాలతో ముందున్న కాంగ్రెస్**

**హైదరాబాద్,ఫిబ్రవరి13:**
మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి తెలంగాణ వ్యాప్తంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం సాయంత్రం ముగిసింది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుకుంది. మొత్తం 116 మున్సిపాలిటీల్లో ప్రధాన పోరు అధికార కాంగ్రెస్.. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీల మధ్య నెలకొందని ఫలితాలను పరిశీలిస్తే అర్థమవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసింది. ఉమ్మడి జిల్లాల వారీగా మున్సిపాలిటీల్లో ఆయాపార్టీల విజయం పరిశీలిస్తే...ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆలేరు ( వార్డుల సంఖ్య:12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 3, బీజేపీ 2, ఇతరులు 0), భువనగిరి ( వార్డుల సంఖ్య: 35) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 22, బీఆర్ఎస్ 4, బీజేపీ 4, ఇతరులు 5), చౌటుప్పల్ ( వార్డుల సంఖ్య: 20) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 3, బీజేపీ 3, ఇతరులు 1),మోత్కూరు ( వార్డుల సంఖ్య:12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 1),పోచంపల్లి ( వార్డుల సంఖ్య:13) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 5, బీజేపీ 1,ఇతరులు 1), యాదగిరి గుట్ట ( వార్డుల సంఖ్య:12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 1, బీజేపీ 2, ఇతరులు 1),హుజూర్‌నగర్ ( వార్డుల సంఖ్య: 28) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 19, బీఆర్ఎస్ 4, బీజేపీ 0, ఇతరులు 5),కోదాడ ( వార్డుల సంఖ్య: 35) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 26, బీఆర్ఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 6), నేరేడుచర్ల ( వార్డుల సంఖ్య: 15): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 9, బీఆర్ఎస్ 5, బీజేపీ 0, ఇతరులు 1),సూర్యాపేట (వార్డుల సంఖ్య: 48) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 31, బీఆర్ఎస్ 13, బీజేపీ 1, ఇతరులు 3),తిరుమలగిరి (వార్డుల సంఖ్య: 15) : బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 5, బీఆర్ఎస్ 10, బీజేపీ 0, ఇతరులు 0),చండూర్ ( వార్డుల సంఖ్య: 10) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 1).,చిట్యాల ( వార్డుల సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 9, బీఆర్ఎస్ 2, బీజేపీ 0, ఇతరులు 1).దేవరకొండ ( వార్డుల సంఖ్య: 20) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 6, బీజేపీ 1, ఇతరులు 2).హాలియా (వార్డుల సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 1, బీజేపీ 0, ఇతరులు 0).

మిర్యాలగూడ ( వార్డుల సంఖ్య: 48): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 31, బీఆర్ఎస్ 14, బీజేపీ 1, ఇతరులు 2).

నందికొండ (వార్డుల సంఖ్య: 12): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 1, బీజేపీ 0, ఇతరులు 0).

ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీకి ఈ జిల్లా కంచుకోట. ఈ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ.. అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇచ్చింది. పలు మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ పార్టీ తన సత్తా చాటింది. జిల్లాలో 10 మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ జెండా రెపరెపలాడింది. చేర్యాల ( వార్డులు సంఖ్య: 12 ): బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 5, బీఆర్ఎస్ 7, బీజేపీ 0, ఇతరులు 0).,దుబ్బాక ( వార్డులు సంఖ్య: 20) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 4, బీఆర్ఎస్ 11, బీజేపీ 2, ఇతరులు 3).,గజ్వేల్ ( వార్డులు సంఖ్య: 20) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 11, బీజేపీ 1, ఇతరులు 1).,హుస్నాబాద్ ( వార్డులు సంఖ్య: 20): కాంగ్రెస్. ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 4, బీజేపీ 0, ఇతరులు 0).అందోలు – జోగిపేట ( వార్డులు సంఖ్య: 20) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 1).గడ్డపోతారం ( వార్డులు సంఖ్య: 18) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 3, బీఆర్ఎస్ 14, బీజేపీ 0, ఇతరులు 1).,గుమ్మడిదల ( వార్డులు సంఖ్య: 22) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 4, బీఆర్ఎస్ 15, బీజేపీ 2, ఇతరులు 1).,ఇంద్రేశం (వార్డులు సంఖ్య: 18) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 9, బీజేపీ 2, ఇతరులు 1).,ఇస్నాపూర్ ( వార్డులు సంఖ్య: 26) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 12, బీజేపీ 0, ఇతరులు 4). జిన్నారం ( వార్డులు సంఖ్య: 20) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 8, బీజేపీ 4, ఇతరులు 2). కోహిర్ (వార్డులు సంఖ్య: 16) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 5, బీజేపీ 1, ఇతరులు 2).

నారాయణ్‌ఖేడ్ (వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 3, బీజేపీ 1, ఇతరులు 0) సదాశివపేట ( వార్డులు సంఖ్య: 26) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 17, బీఆర్ఎస్ 7, బీజేపీ 1, ఇతరులు 1). సంగారెడ్డి ( వార్డులు సంఖ్య: 38) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 22, బీఆర్ఎస్ 10, బీజేపీ 2, ఇతరులు 4).

జహీరాబాద్ ( వార్డులు సంఖ్య: 37) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 15, బీజేపీ 3, ఇతరులు 5) మెదక్ ( వార్డులు సంఖ్య: 32) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 15, బీజేపీ 2, ఇతరులు 1) నర్సాపూర్ ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 5, బీజేపీ 4, ఇతరులు 0). రామాయంపేట ( వార్డులు సంఖ్య:12) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 3, బీజేపీ 1, ఇతరులు 0) తూప్రాన్ ( వార్డులు సంఖ్య: 16) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 4, బీఆర్ఎస్ 9, బీజేపీ 3, ఇతరులు 0). ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా: జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మున్సిపాలిటీలు కైవసం చేసుకుంది. కానీ నారాయణపేట మున్సిపాలిటీ మాత్రం బీజేపీ ఖాతాలో పడింది. ఇక అలంపూర్, అమరచింత మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. భూత్పూర్ ( వార్డులు సంఖ్య: 10) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 1, బీజేపీ 2, ఇతరులు 0).దేవరకద్ర ( వార్డులు సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 4, బీజేపీ1, ఇతరులు 1).కోస్గి ( వార్డులు సంఖ్య: 16) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 0, బీజేపీ 0, ఇతరులు 0). మద్దూరు ( వార్డులు సంఖ్య: 16) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 9, బీఆర్ఎస్ 6, బీజేపీ 0, ఇతరులు 1). మక్తల్ ( వార్డులు సంఖ్య: 15/16) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 0, బీజేపీ 3, ఇతరులు 0). నారాయణపేట ( వార్డులు సంఖ్య: 24): బీజేపీ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 2, బీజేపీ 11, ఇతరులు 4) అలంపూర్ ( వార్డులు సంఖ్య: 10): హంగ్ (కాంగ్రెస్ 5, బీఆర్ఎస్ 5 గెలుచుకుంది).గద్వాల్ ( వార్డులు సంఖ్య: 37) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 11, బీజేపీ 7, ఇతరులు 3).,అయిజ ( వార్డులు సంఖ్య: 20): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 13, బీజేపీ 0, ఇతరులు 0).,వడ్డేపల్లి ( వార్డులు సంఖ్య: 10): స్వతంత్రులు.. 8 వార్డుల్లో గెలుపొందారు. కాంగ్రెస్ (1), బీఆర్ఎస్ (1) గెలుపొందింది.,అమరచింత ( వార్డులు సంఖ్య: 10) : హంగ్ (కాంగ్రెస్ 3, బీఆర్ఎస్ 3, బీజేపీ 3, ఇతరులు 1),ఆత్మకూరు ( వార్డులు సంఖ్య: 10) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 1, బీజేపీ 3, ఇతరులు 0)., కొత్తకోట ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 3, బీజేపీ 1, ఇతరులు 1).,పెబ్బేరు ( వార్డులు సంఖ్య:12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 5, బీజేపీ 0, ఇతరులు 0).వనపర్తి ( వార్డులు సంఖ్య: 33) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 20, బీఆర్ఎస్ 8, బీజేపీ 2, ఇతరులు 3).కల్వకుర్తి ( వార్డులు సంఖ్య: 22) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 3, బీజేపీ 5, ఇతరులు 1).కొల్లాపూర్ ( వార్డులు సంఖ్య: 19) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 0).నాగర్‌కర్నూలు ( వార్డులు సంఖ్య: 24): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 18, బీఆర్ఎస్ 6, బీజేపీ 0, ఇతరులు 0).షాద్‌నగర్ ( వార్డులు సంఖ్య: 28) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 22, బీఆర్ఎస్ 4, బీజేపీ 4, ఇతరులు 5).కొడంగల్ ( వార్డులు సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 1, బీజేపీ 0, ఇతరులు 1). ఆమనగల్ ( వార్డులు సంఖ్య: 15) : బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 1, బీఆర్ఎస్ 8, బీజేపీ 6, ఇతరులు 0).

ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ ( వార్డులు సంఖ్య: 30): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 13, బీజేపీ 0, ఇతరులు 5).,స్టేషన్ ఘన్‌పూర్ ( వార్డులు సంఖ్య: 18): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 5, బీజేపీ 0, ఇతరులు 0).,నర్సంపేట ( వార్డులు సంఖ్య: 30) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 21, బీఆర్ఎస్ 6, బీజేపీ 1, ఇతరులు 2).,వర్ధన్నపేట ( వార్డులు సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 5, బీఆర్ఎస్ 6, బీజేపీ 0, ఇతరులు 1). పరకాల ( వార్డులు సంఖ్య: 22) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 6, బీజేపీ 3, ఇతరులు 0). డోర్నకల్ ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 4, బీజేపీ 0, ఇతరులు 0). కేసముద్రం ( వార్డులు సంఖ్య: 16) : హంగ్ (కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 8).,మహబూబాబాద్ ( వార్డులు సంఖ్య: 36): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 11, బీజేపీ 1, ఇతరులు 11).మరిపెడ ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 9, బీఆర్ఎస్ 5, బీజేపీ 0, ఇతరులు 1).తొర్రూర్ ( వార్డులు సంఖ్య: 16): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 9, బీజేపీ 0, ఇతరులు 0).భూపాలపల్లి ( వార్డులు సంఖ్య: 30) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 10, బీజేపీ 2, ఇతరులు 2).ములుగు ( వార్డులు సంఖ్య: 20): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 5, బీజేపీ 1, ఇతరులు 2). ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ..చొప్పదండి ( వార్డులు సంఖ్య: 14) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 1, బీజేపీ 3, ఇతరులు 0).హుజూరాబాద్ ( వార్డులు సంఖ్య: 30) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 8, బీజేపీ 5, ఇతరులు 1).జమ్మికుంట ( వార్డులు సంఖ్య: 30): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 12, బీజేపీ 4, ఇతరులు 4).ధర్మపురి ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 9, బీజేపీ 0, ఇతరులు 0).జగిత్యాల ( వార్డులు సంఖ్య: 50): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 23, బీఆర్ఎస్ 4, బీజేపీ 6, ఇతరులు 17).కోరుట్ల ( వార్డులు సంఖ్య: 33) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 18, బీఆర్ఎస్ 8, బీజేపీ 6, ఇతరులు 1).మెట్‌పల్లి ( వార్డులు సంఖ్య: 26) : బీజేపీ ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 6, బీజేపీ 10, ఇతరులు 4). రాయికల్ ( వార్డులు సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 3, బీఆర్ఎస్ 3, బీజేపీ 5, ఇతరులు 1).సిరిసిల్ల ( వార్డులు సంఖ్య:39): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 27, బీజేపీ 5, ఇతరులు 1).వేములవాడ ( వార్డులు సంఖ్య: 28): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 5, బీజేపీ 8, ఇతరులు 2).మంథని ( వార్డులు సంఖ్య: 13) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 1, బీజేపీ 0, ఇతరులు 1).పెద్దపల్లి ( వార్డులు సంఖ్య: 36) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 27, బీఆర్ఎస్ 1, బీజేపీ 1, ఇతరులు 7).సుల్తానాబాద్ ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 1, బీజేపీ 1, ఇతరులు 1).ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రులు హవా చాటారు. ఏదులాపురం ( వార్డులు సంఖ్య: 32) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 24, బీఆర్ఎస్ 2, బీజేపీ 0, ఇతరులు 6).,కల్లూరు ( వార్డులు సంఖ్య: 20) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 7, బీజేపీ 0, ఇతరులు 1).,మధిర ( వార్డులు సంఖ్య: 22) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 18, బీఆర్ఎస్ 1, బీజేపీ 0, ఇతరులు 3).,సత్తుపల్లి ( వార్డులు సంఖ్య: 23) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 17, బీఆర్ఎస్ 6, బీజేపీ 0, ఇతరులు 0).వైరా ( వార్డులు సంఖ్య: 20) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 5, బీజేపీ 0, ఇతరులు 3).అశ్వారావుపేట ( వార్డులు సంఖ్య: 22) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 17, బీఆర్ఎస్ 2, బీజేపీ 1, ఇతరులు 2).ఇ÷–లలెందు ( వార్డులు సంఖ్య: 24) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 19, బీఆర్ఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 2).ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇలావుంది. ఆదిలాబాద్ ( వార్డులు సంఖ్య: 49): బీజేపీ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 6, బీజేపీ 21, ఇతరులు 11).భైంసా ( వార్డులు సంఖ్య: 26): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 1, బీఆర్ఎస్ 2, బీజేపీ 13, ఇతరులు 3).ఖానాపూర్ ( వార్డులు సంఖ్య: 12): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 3, బీఆర్ఎస్ 4, బీజేపీ 4, ఇతరులు 1).నిర్మల్ ( వార్డులు సంఖ్య: 42): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 24, బీఆర్ఎస్ 2, బీజేపీ 13, ఇతరులు 3).ఆసిఫాబాద్ ( వార్డులు సంఖ్య: 20): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 9, బీజేపీ 0, ఇతరులు 4).కాగజ్ నగర్ ( వార్డులు సంఖ్య: 30): బీఆర్ఎస్ (కాంగ్రెస్ 9, బీఆర్ఎస్ 11, బీజేపీ 5, ఇతరులు 5).బెల్లంపల్లి ( వార్డులు సంఖ్య: 34) : హంగ్.. (కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 14, బీఆర్ఎస్ 1, బీజేపీ 5, ). చెన్నూరు ( వార్డులు సంఖ్య: 18): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 4, బీజేపీ 2, ఇతరులు 1). క్యాతనపల్లి ( వార్డులు సంఖ్య: 22): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 10, బీజేపీ 0, ఇతరులు 5). లక్షెట్టిపేట ( వార్డులు సంఖ్య: 15): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 3, బీజేపీ 1, ఇతరులు 0). రంగారెడ్డి జిల్లాలో చేవెళ్ల ( వార్డులు సంఖ్య: 18): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 4, బీజేపీ 3, ఇతరులు 0).ఇబ్రహీంపట్నం ( వార్డులు సంఖ్య: 24): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 13, బీజేపీ 2, ఇతరులు 1). మొయినాబాద్ ( వార్డులు సంఖ్య: 26): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 7, బీజేపీ 4, ఇతరులు 5). శంకర్‌పల్లి ( వార్డులు సంఖ్య: 15): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 9, బీఆర్ఎస్ 4, బీజేపీ 0, ఇతరులు 2). పరిగి ( వార్డులు సంఖ్య: 18): హంగ్ ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 8, బీజేపీ 0, ఇతరులు 2). తాండూర్ ( వార్డులు సంఖ్య: 36) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 19, బీఆర్ఎస్ 12, బీజేపీ 3, ఇతరులు 2). వికారాబాద్ ( వార్డులు సంఖ్య: 34) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 11, బీజేపీ 4, ఇతరులు 3).

అలియాబాద్ ( వార్డులు సంఖ్య: 20) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 7, బీజేపీ 3, ఇతరులు 2). మూడుచింతలపల్లి ( వార్డులు సంఖ్య: 24) : బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 9, బీఆర్ఎస్ 14, బీజేపీ 1, ఇతరులు 0).

# అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం

**ఏఎం న్యూస్, హైదరాబాద్,ఫిబ్రవరి13:**
మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడాడారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. అధికార పార్టీ సామ, దాన, భేద దండోపాయాలు ప్రయోగించినా ప్రజల మనసును గెలుచుకోలేక పోయింది. స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారు. బీఆర్ఎస్‌పై ఏదేదో మాట్లాడిన వారి నోళ్లు మూత పడేలా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలి. ప్రధాన ప్రతిపక్షంగా మేము సఫలమయ్యాం, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతున్నాం. అందుకే ప్రజల నుంచి మాకు మద్దతు లభిస్తోంది. ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఎన్నికల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. అధికార పార్టీ 80–90శాతం గెలిస్తేనే గెలుపు అవుతుంది. స్థానిక ఎన్నికలు కాబట్టే స్థానికంగానే ప్రచారం చేశాం. పనితీరు బాగా ఉంటే ప్రజలు ఆదరిస్తారని కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారులలు, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ గెలిచిందే తప్ప నిజమైన విజయం కాదన్నారు. డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచిందని ఆరోపించారు. ప్రజల మనసు గెలుచుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. మా విజయంతో కాంగ్రెస్ నాయకుల నోళ్లు మూతపడ్డాయన్నారు. 2,581 మున్సిపల్ వార్డులలో ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ 750 వార్డులు గెలిచింది. ఈ ఎన్నికల్లో కూడా 30 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం 40 శాతానికి పైగా ఓటు బ్యాంకు సాధించామని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొంటామన్నారు. బీజేపీని నిలువరించేందుకు సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోరాడామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ సింగరేణి గొంతు కోస్తున్నాయని మండిపడ్డారు. సింగరేణిలో జరిగిన అవినీతిని ఆధారాలతో బయటపెడితే బీజేపీ సీఎం రేవంత్ రెడ్డిని ఎందుకు కాపాడుతుందో తెలియడం లేదన్నారు.సింగరేణిలో జరుగుతున్న అరాచాకాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. సింగరేణిని కాపాడుకునేందుకు బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలన్నారు. హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూడాలన్నారు. రేవంత్ రెడ్డికి గుణపాఠం చెప్పే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో సైనికుల్లా పోరాటం చేసిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, సోషల్ మీడియాలో అండగా నిలబడ్డ తమ్ముళ్లకు, చె÷–లలెలకు, ఓటేసిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని కేటీఆర్ తెలిపారు. దాదాపు 700–800 వార్డుల్లో గెలుస్తామని భావించాం. 15 మున్సిపాలిటీల్లో మేం స్పష్టంగా గెలిచాం. మరో 37 మున్సిపాలిటీల్లో మాకు మంచి ఫలితాలు వచ్చి.. హంగ్ పరిస్థితి ఉంది. మా కార్యకర్తలు వీరోచితంగా పోడారు. గద్వాలలో ఒక వార్డులో నాలుగు సార్లు రీకౌంటింగ్ నిర్వహించారు. వర్ధన్నపేటలో పలుమార్లు రీకౌంటింగ్ చేయడంతో అక్కడ మా కార్యకర్తలు ధర్నా చేస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 2020లో మున్సిపల్ ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ 122, కాంగ్రెస్ 4, భాజపా, 2, ఎంఐఎం 2 చోట్ల గెలిచాయి. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 30శాతానికిపైగా వార్డులు గెలిచింది. మొత్తం మీద మంచి ఫలితాలు వచ్చినట్టు భావిస్తున్నాం. కొన్ని చోట్ల కాంగ్రెస్ పార్టీ అధికారులను అడ్డంపెట్టుకుని విజయం సాధించింది.. డబ్బు, మద్యం పంపిణీ చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడింది. అధికార పార్టీ ఎన్ని అక్రమలు చేసినా.. ధైర్యంగా బీఆర్ఎస్‌కు ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు. సింగరేణి బొగ్గు కుంభకోణం బయటపెట్టిన తర్వాత కేతన్‌పల్లి మున్సిపాలిటీలో సీపీఐ కూడా మాతో కలిసి వచ్చింది. దీంతో అక్కడ విజయం సాధించాం. హంగ్ ఏర్పడిన చోట.. ఛైర్మన్ పీఠాలు కైవసానికి కాంగ్రెస్ అప్పుడే బేరసారాలు, కొనుగోళ్లు మొదలు పెట్టింది. కాంగ్రెస్, భాజపా రెండూ కుమ్మక్కయ్యాయి. సింగరేణిలో జరుగుతున్న అరాచకాలకు అడ్డుకట్ట వేయాలంటే సీపీఐ మాతో కలిసి రావాలి. కాంగ్రెస్, భాజపాను ఎండగట్టేందుకు కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐకి మద్దతిస్తాం. సీపీఐ నేత కూనంనేని సాంబశివరావుకు ఫోన్ చేసి ఇదే విషయం చెప్పా. కాంగ్రెస్, భాజపాను ఎదుర్కొనే శక్తి బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ప్రజలు భావిస్తున్నారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తాం. కలిసొచ్చే తటస్థులను కలుపుకొని పోయేందుకు సిద్ధంగా ఉన్నాం అన్నారు.

## ప్రజాభిమానమే విజయానికి కారణం

**ఏఎం న్యూస్, హైదరాబాద్,ఫిబ్రవరి13:**
తెలంగాణ మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితమని.. పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనమని కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమని రేవంత్ అన్నారు. రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద– మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని అన్నారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు రేవంత్. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితం అవుతామన్నారు. భవిష్యత్‌లో ప్రతి మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌ను గొప్పగా అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చెప్పుకొచ్చారు.

ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఢిల్లీలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ భేటీలో తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై చర్చ జరిగినట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపై ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేసినట్లు సమాచారం. సీఎం రేవంత్ ను ప్రియాంక ప్రత్యేక్యంగా అభినందించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు కాబట్టే.. కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం కట్టబెట్టారని ప్రియాంక గాంధీకి తెలియజేశారు సీఎం రేవంత్.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి బలపడింది

**ఏఎం న్యూస్, హైదరాబాద్,ఫిబ్రవరి13:**
మున్సిపల్ ఎన్నికల్లో భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించామని పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. గణనీయంగా ఓట్లు సాధించామని, పలుచోట్ల సీట్లు గెలిచామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల్లో 250 వార్డుల్లో గెలిచాం. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా 6 మున్సిపాలిటీల్లో భాజపా నిలిచింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లు కైవసం చేసుకోబోతున్నాం. నారాయణపేట, ఆదిలాబాద్, రాయికల్‌లో మా పార్టీ అభ్యర్థులే ఛైర్మన్లు అవుతారు. ఎక్స్ అఫిషియో, స్వతంత్రుల మద్దతుతో ఛైర్మన్ పదవులు దక్కించుకుంటాం అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు భాజపా ఆశించిన మేరకే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఫలితాలు ఆశాజనకంగా రాలేదు. మొత్తం వార్డులు, డివిజన్లు కలిపి 350 సీట్లు గెలుస్తున్నాం. త్రిముఖ పోరులో భాజపాకు కొంత నష్టం వాటిల్లింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో ఒక డివిజన్, అశ్వారావుపేటలో ఒక వార్డు గెలిచాం. కాంగ్రెస్‌కు అనుకున్న ఫలితాలు రాలేదు.. అనేక చోట్ల హాంగ్ వచ్చింది. తెలంగాణ ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు. భాజపాను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లీస్ కలిసి పని చేశాయి. అందుకే బీఆర్ఎస్ ఇన్ని సీట్లు గెలవగలిగింది. హాంగ్ వచ్చిన చోట భాజపా ఎవ్వరికీ మద్దతు ఇవ్వదు. హైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో భాజపా బలంగా ఉంది. తెలంగాణ ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారు. కచ్చితంగా అధికారంలోకి వస్తాం. మేం ఎవ్వరికీ మద్దతు ఇవ్వం. కానీ మాకు ఎవరైనా మద్దతు ఇస్తామంటే తీసుకుంటాం అని రామచందర్‌రావు తెలిపారు. భవిష్యత్ ఎన్నికల్లో మరింతగా ఉత్సాహంతో పనిచేస్తామని అన్నారు.

## ప్రభుత్వంపై విశ్వాసం నింపిన ఫలితాలు

**ఏఎం న్యూస్, నిజామాబాద్,ఫిబ్రవరి 13:**
తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించడం ద్వారా మరోమారు సత్తా చాటిందని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మెజారిటీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కాంగ్రెస్ గెలుపొందిన క్రమంలో పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. ఈ క్రమంలో శుక్రవారం నిజామాబాద్ పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరాయని.. అందుకే మున్సిపల్ ఎన్నికల్లో 75 శాతం స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుందని అన్నారు. మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించిన ప్రజలు మళ్ళీ ఈ ఎన్నికల్లోనూ గెలిపించారని..మంత్రులు, నేతలు, కార్యకర్తల కృషితో 75 శాతం మున్సిపల్ ఎన్నికల్లో గెలిచామని అన్నారు. ప్రతిపక్షం ఎన్ని విమర్శలు, వెటకారాలు మాట్లాడిన ప్రజలు కాంగ్రెస్ ని ఆదరించారని అన్నారు. బిజెపి, బిఆరెస్, ఇంకా అన్నీ పార్టీలు కలిసి కనీసం 25 శాతం కూడా గెలవలేదని ఎద్దేవా చేశారు మహేష్ కుమార్ గౌడ్. నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లో మత విద్వేషాలు రెచ్చగొట్టి బిజెపి, ఎంఐఎం పార్టీలు లబ్దిపొందాయని అన్నారు.సీఎం రేవంత్, మంత్రులు కలిసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలిస్తున్నామని అన్నారు. సన్నబియ్యం, ఉచిత బస్సు, కరెంట్ ప్రజలకు అందుతున్నాయని..వచ్చే జీహెచ్ఎంసి ఎన్నికల్లోనూ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో జరిగే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా గెలుస్తాంమని అన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి రెండో సారి అధికారంలోకి వస్తామని..నిజామాబాద్ కార్పొరేషన్ లో 28 సీట్లు గెలుస్తామని ఆశించాం.. కానీ అలా జరగలేదని అన్నారు. ఎన్నికల్లో ఎంఐఎంకి దూరంగా ఉన్నామని.. అభివృద్ధి కోసం ఏదయినా కఠిన నిర్ణయం తీసుకుంటామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు .

## మున్సిపల్ ఫలితాల్లో కవిత సంచలనం

**ఏఎం న్యూస్, గద్వాల,ఫిబ్రవరి13:**
తెలంగాణలోని మున్సిపాలిటీ ఫలితాల్లో సంచలనం నమోదయ్యింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే చాలా మున్సిపాలిటీల ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఖాతాలో ఒక మున్సిపాలిటీ చేరింది. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మున్సిపాలిటీని కవిత పార్టీ అయిన తెలంగాణ జాగృతి పార్టీ కైవసం చేసుకుంది. తెలంగాణ జాగృతి పార్టీ అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింబల్ పై పోటీ చేసిన విషయం తెలిసిందే. జాగృతి పార్టీ నేత వాడేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో ఫార్వర్డ్ బ్లాక్ సింబల్‌తో పోటీ చేసి విజయం సాధించారు. మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులు ఉండగా.. కవిత జాగృతి పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు చెరో వార్డులో విజయం సాధించారు. జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఘన విజయం సాధించింది. ఏఐఎఫ్‌బీ తరఫున పోటీ చేసిన కీలక అభ్యర్థి శ్రీను గత నెల రోజుల కింద మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధినేత్రి కవిత వెంట ఉన్నారు. ఆమెతో కలిసి పని చేశారు. అయితే.. వడ్డేపల్లి మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులకు గానూ.. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 8 గెలుచుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ఒక్కో సీటు లభించింది. బీజేపీ, జనసేనకు మాత్రం ఒక్క సీటు కూడా రాలేదు. ముందుగానే కవిత తమ పార్టీకి చెందిన అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరుపున పోటీ చేస్తారని కవిత ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీలో విభేధాల అనంతరం పార్టీ కవితను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆమె ఒంటిరిగా మిగిలిపోయింది. ఈ విభేధాల అనంతరం జరిగిన తొలి ఎన్నికల్లో ఏకంగా ఒక మున్సిపాలిటీని కైవసం చేసుకోవడం ఆసక్తిగా మారింది.

## సంగారెడ్డి, సదాశివపేటలో కాంగ్రెస్ హవా..

**విజయంపై జగ్గారెడ్డి హర్షం**

**సంగారెడ్డి,ఫిబ్రవరి13:**
సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సంగారెడ్డి మున్సిపాలిటీలో మొత్తం 38 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 22 వార్డుల్లో విజయం సాధించింది. అలాగే బీఆర్ఎస్ 10, బీజేపీ 2 స్థానాల్లో గెలవగా.. ఇతరులు 4 వార్డుల్లో గెలిచారు. దీంతో ఛైర్మన్ పదవి కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లింది. సదాశివపేటలో మొత్తం 26 వార్డుల్లో కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 8 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఒక్కో స్థానం దక్కించుకున్నారు.ఈ విజయంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ఘనమైన విజయాన్ని అందించిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. 'పార్టీ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు. అలాగే 'నేను ఇచ్చిన హామీ మేరకు సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను' అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో ఈ రెండు మున్సిపాలిటీలను సమగ్రంగా అభివృద్ధి చేస్తానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హామీ ఇచ్చారు. కాగా.. ఈ రెండు మున్సిపాలిటీల్లో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటా ప్రచారం చేసి అభ్యర్థుల విజయానికి కీలక పాత్ర పోషించారు. బీఆర్ఎస్ నేతలు విస్తృతంగా ప్రచారం చేసినప్పటికీ కాంగ్రెస్ పైచేయి సాధించింది.

## ఉస్మానియా విశ్వవిద్యాలయంలో
# ‘చారిత్రక పరిశోధన - ప్రపంచ ధోరణులు’పై అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

ఏ ఎం న్యూస్ ఓయూ:
ఉస్మానియా విశ్వవిద్యాలయం, కళలు మరియు సామాజిక శాస్త్రాల కళాశాలలోని చరిత్ర విభాగం ఆధ్వర్యంలో “చారిత్రక పరిశోధన మరియు బోధనా పద్ధతుల్లో ఎదుగుతున్న ప్రపంచ ధోరణులు: ఒక అంతర్జాతీయ దృక్పథం” అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు గురువారం ఘనంగా ప్రారంభమైంది. రూసా 2.0 ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న ఈ సదస్సు, దేశ సరిహద్దులకు అతీతంగా చరిత్ర రచన, పరిశోధన పద్ధతులు మరియు వినూత్న బోధనా విధానాలపై ప్రపంచ స్థాయి మేధావులను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకుల పతి ఆచార్య కుమార్ మొలుగరం సదస్సును ప్రారంభించి కీలక ప్రసంగం చేశారు. చరిత్ర కేవలం గతకాలపు కథనాలకు పరిమితం కాకుండా, విమర్శనాత్మక విశ్లేషణ మరియు పరిశోధనా పద్ధతులలో ఆధునిక ఆవిష్కరణల వైపు పయనిస్తోందని ఆయన పేర్కొన్నారు. ”గతంలో జాతీయ దృక్పథంతో సాగిన చరిత్ర రచన దేశ నిర్మాణానికి ఎంతో తోడ్పడింది. అయితే, నేటి కాలంలో మనం ఆ పరిమితులను దాటి మరింత సమగ్రమైన, అంతర్జాతీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి” అని ఆచార్య కుమార్ మొలుగరం పిలుపునిచ్చారు. పరిశోధనలో క్షితిజ సమాంతర ఆలోచనా దృక్పథం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉమ్మడి అనుభవాలను, ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్న చరిత్రలను అధ్యయనం చేయాలని ఆయన సూచించారు. భాషా పరమైన అడ్డంకులు, చారిత్రక పత్రాల లభ్యత వంటి సవాళ్లు ఉన్నప్పటికీ, సమాచార సాంకేతికత మరియు కృత్రిమ మేధ ఏ.ఐ వంటి వనరులను ఉపయోగించుకుంటూ పరిశోధన నాణ్యతను పెంచుకోవాలని




పరిశోధకులకు దిశానిర్దేశం చేశారు. డాక్టర్ కరుణ డైట్రిచ్ వీలెంగా ప్రధాన వక్త దేశీయ చట్రాల నుండి బయటకు వచ్చి సరిహద్దులు లేని ప్రపంచ చరిత్రపై దృష్టి పెట్టాలని కోరారు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం మరియు విశ్లేషణాత్మక నైపుణ్యాలను బోధించాల్సిన అవసరం ఉందని ఆమె నొక్కి చెప్పారు. నవాబ్ నజాఫ్ అలీ ఖాన్ గౌరవ అతిథి ఉస్మానియా విశ్వవిద్యాలయ స్థాపకులు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ దూరదృష్టిని గుర్తు చేసుకున్నారు. సాంప్రదాయ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకుంటూనే ఆధునిక పరిశోధన పద్ధతులను స్వీకరించాలని తెలిపారు. ఆచార్య ఇ. సుధా రాణి గౌరవ అతిథి డిజిటల్ యుగంలో చరిత్ర బోధనలో వస్తున్న మార్పుల గురించి మాట్లాడారు. ముఖ్యంగా సార్వత్రిక మరియు దూర విద్యా విధానంలో నాణ్యమైన పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని, స్థానిక చరిత్రను అంతర్జాతీయ దృక్పథంతో అనుసంధానించాలని యువ పరిశోధకులను ప్రోత్సహించారు. చరిత్ర విభాగాధిపతి మరియు సదస్సు నిర్వాహకులు ఆచార్య ఇందిర మాట్లాడుతూ, చరిత్ర పరిశోధనలో అత్యున్నత ప్రమాణాలను నెలకొల్పేందుకు విభాగం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. విద్యా మండలి అధ్యక్షురాలు మరియు సహ నిర్వాహకులు ఆచార్య బి. లావణ్య మాట్లాడుతూ విద్యార్థి–కేంద్రీకృత బోధన ద్వారా ప్రపంచ స్థాయి అవగాహన కల్పించవచ్చని తెలిపారు. ఈ సదస్సులో ఆక్స్‌ఫర్డ్, రువాండా, మాంచెస్టర్, గోటింగెన్ వంటి ప్రతిష్టాత్మక అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల ప్రతినిధులతో పాటు దేశంలోని వివిధ జాతీయ విశ్వవిద్యాలయాల నుంచి అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సదస్సు రేపు కూడా కొనసాగుతుంది

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు
# విరాళం అందజేసిన మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్..




ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :
సంత్ సేవాలాల్ జయంతి అనేది బంజారా ప్రజల ఆధ్యాత్మిక గురువు, సామాజిక సంస్కర్త అయిన సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మ దినోత్సవం. ఈ పుట్టినరోజు వేడుకలను ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15 తారీఖున జరుపుకుంటారు తెలంగాణ ప్రభుత్వం దీనిని సెలవు దినంగా ప్రకటించింది. సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి మార్గదర్శకులు సత్యం న్యాయం సామరస్యం పర్యావరణ పరిరక్షణ వంటి విలువలను బోధించారు. అటువంటి సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం పటాన్చెరు నియోజకవర్గం నూతనంగా జిహెచ్ఎంసి లో కలిసిన తెల్లాపూర్ పరిధిలోని ఉస్మాన్ నగర్ కి సమీపంలో ఉన్న కెసిఆర్ నగర్ రెండు పడకల సముదాయం ఫేస్ 2 ( డబల్ బెడ్ రూమ్ ఫేస్ 2 ) లో ఫిబ్రవరి(2026) 15వ తారీకు ఉదయం 11 గంటలకు 26 బ్లాకు వెనకాల ఉన్న సర్వీస్ రోడ్లో చేయాలని సేవాలాల్ కమిటీ సభ్యులు రవి పవార్ తో పాటు కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ జయంతి కార్యక్రమ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొనవలసిందిగా తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్, అన్నా అని పిలిస్తే నేనున్నా అని పలికే కొల్లూరి భరత్ ని ఆహ్వానించారు కమిటీ సభ్యులు. సేవాలాల్ కమిటీ సభ్యుల విన్నపం మేరకు సంత్ సేవాలాల్ మహారాజ్ వేడుకలలో పాల్గొంటానని వారికి మాట ఇచ్చారు కొల్లూరి భరత్. వారి విన్నపం మేరకు తన వంతు ( లక్ష వెయ్యి నూట పదహారు రూపాయలను ) తన వంతు విరాళంగా అందజేశారు కొల్లూరి భరత్. ఈ కార్యక్రమంలో రవి పవర్ తో పాటు , అశోక్, నాయక్, జయరాం,శివరాం, రఘు,సిద్ధు,మోతిలాల్, నాయక్,అంబర్ సింగ్, వీరేషు , శంకర్, కిషన్, నాయక్, రాము, నాయక్,హరీష్,పండు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి పవార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని రాములు నాయక్ ( ఎక్స్ ఎమ్మెల్సీ, టిపిసిసి జనరల్ సెక్రెటరీ ) తో పాటు కొల్లూరు పోలీస్ స్టేషన్ సిఐ గణేష్ పటేల్ తోపాటు ఎస్సైని ఆహ్వానించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మనసున్న మనిషి, కొల్లూరి భరత్ కి ముఖ్యమైన మంతపురం కమలా కర్ కి కృతజ్ఞతలు తెలిపారు. తాము అడగగానే మాకు విరాళం ఇచ్చిన మాజీ కౌన్సిలర్ కొల్లూరు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధిత పోలీస్ స్టేషన్ అనుమతి కోరమని అన్నారు.



## జయంతి వేడుకలను విజయవంతం చేయండి
### - లంకాల దీపక్ రెడ్డి..

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 19 జరుపుకుంటారు. ఇది మహారాష్ట్రలో ముఖ్యమైన ప్రభుత్వ సెలవు దినం, పండుగ. మరాఠా సామ్రాజ స్థాపకుడు గొప్పయోధుడు శివాజీ జన్మించిన రోజును స్మరించుకుంటారు ఆయన ధైర్యం నాయకత్వం వ్యూహాలకు ప్రసిద్ధి హైందవ రాజ్యాన్ని స్థాపించారు. అటువంటి మహానీయుడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి( ఫిబ్రవరి 19 2026) వేడుకలను ఘనంగా జరపాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉన్న అన్ని డివిజన్లోని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులకు మహిళా నాయకురాళ్లు కు సూచించారు హైదరాబాద్ సెంట్రల్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు లంకా ల దీపక్ రెడ్డి. ఈ కార్యక్రమం శ్రీనగర్ కాలనీలోని వారి క్యాంపు కార్యాలయంలో జరిగింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గ డివిజన్ లలోని నాయకులందరూ ఈ కార్యక్రమాన్ని వారి వారి డివిజన్లో ఘనంగా జరపాలని సూచించారు లంకాల దీపక్ రెడ్డి.

# లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా సింగరేణి బంద్..
### - సమ్మె సక్సెస్ చేసిన అందరికి లాల్ సలాం
#### – HMS కేంద్ర కార్యదర్శి ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ

గోదావరిఖని, ఫిబ్రవరి 13:




కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి తీసుకొచ్చిన నాలుగు కొత్త లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ప్రధాన కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా భారత్ బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో సింగరేణి ప్రాంతంలో కూడా బంద్ ప్రభావం స్పష్టంగా కనిపించింది. హెచ్ఎంఎస్ (ఎమీ) రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ పిలుపు మేరకు కార్మికులు బంద్‌కు మద్దతు ప్రకటించారు. గోదావరిఖని, రామగుండం, కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, మంథని, కుత్బుల్లాపూర్ తదితర సింగరేణి బొగ్గు గనుల ప్రాంతాల్లో కార్మికులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. గనుల వద్ద, కాలనీల్లో, ప్రధాన కూడళ్లలో కార్మికులు సమావేశమై లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఖాజీ మొహమ్మద్ ఇస్మాయిల్ నిజామి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని ఆరోపించారు. కార్మికుల భద్రత, వేతన హామీ, సామాజిక భద్రత, పని గంటల నియంత్రణ వంటి కీలక అంశాల్లో ఈ కోడ్‌లు స్పష్టత లేకుండా, యజమానులకు అనుకూలంగా రూపొందించబడినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా కాంట్రాక్ట్ కార్మికుల హక్కులు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి వంటి ప్రజా రంగ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికుల భవిష్యత్తు ఈ కోడ్‌ల అమలుతో అనిశ్చితిలో పడుతుందని ఆయన అన్నారు. కార్మిక సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా చట్టాలు తీసుకురావడం సరికాదని, వెంటనే ఈ కోడ్‌లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంద్ నేపథ్యంలో కొన్నిచోట్ల బొగ్గు ఉత్పత్తి, రవాణా కార్యక్రమాలు ప్రభావితమయ్యాయి. అయితే అత్యవసర సేవలు మాత్రం కొనసాగినట్లు అధికారులు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.డిప్యూటీ జనరల్ సెక్రటరీ గోషిక అశోక్ మాట్లాడారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తామని, అవసరమైతే భవిష్యత్తులో మరింత తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్ఎంఎస్ నేతలు హెచ్చరించారు. సింగరేణి బంద్‌తో లేబర్ కోడ్‌లపై మరోసారి దేశవ్యాప్తంగా చర్చ మొదలైంద ని శాంతి స్వరూప్, వైస్ ప్రెసిడెంట్, గోషిక శ్రీకాంత్ బ్రాంచ్ సెక్రటరీ, శ్రావణ్, రాజేంద్ర, డేవిడ్,తదితరులు పాల్గొన్నారు

## 33వ భారతీయ పెలియేటివ్ కేర్ అసోసియేషన్
# ఘనంగా అంతర్జాతీయ సదస్సు

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



తెలంగాణ రాష్ట్రం జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా చెక్ పోస్ట్ వద్దనున్న నిమ్స్ మేలో బాల భారతీయ పేలియాటివ్ కేర్ అసోసియేషన్ 33 ఖు సదస్సు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పాటు భారతదేశంలోని ఏడు దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పరిశోధకులు విద్యార్థులను ఒకచోట చేర్చి తాజా పరిశోధనలను చికిత్స గురించి చర్చిస్తుంది. ముఖ్యంగా క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్న వారి జీవిత నాణ్యతను మెరుగుపరచడంపై దృష్టి పెడుతుంది. ఇది ప్రతి సంవత్సరం వేర్వేరు నగరాలలో జరుగుతుంది. అందులో భాగంగానే శుక్రవారం ఈ కార్యక్రమం స్పర్ష్ హాస్పిస్, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె రమేష్ రెడ్డి (వైస్ ఛాన్సర్, కాళోజి నారాయణరావు యూనివర్సిటీ), డాక్టర్ ఎం.సుబ్రహ్మణ్యం (ఆర్గనైజింగ్ చైర్మన్ పేలియేటివ్ కేర్ అసోసియేషన్ చైర్మన్(2026), ఫౌండర్,(స్పర్స్ హో స్పైస్ ), డాక్టర్ కే కృష్ణయ్య (సీఈఓ ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్), డాక్టర్ గీతా జోషి (పేలి యాటివ్ కేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు), పాల్గొని వారి అమూల్యమైన సందేశాన్ని అక్కడకు వచ్చిన అందరికీ వినిపించారు. ఈ సందర్భంగా చైర్మన్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆసుపత్రులు హాస్పేస్ కేంద్రాలు పిల్లలు ఎక్కడ ఉన్నా రోగులను గౌరవప్రద సేవలు అందాల జాతీయస్థాయి నెట్వర్క్ విస్తరించాలని దిశగా ఈ కార్యక్రమం కీలక వేదికగా నిలుస్తుంది అని అన్నారు.

## డా.కోట నీలిమ ఆదేశాలను పాటించిన
# అమీర్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు..

ఏ ఎం న్యూస్, సనత్ నగర్:



తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధించడాన్ని హర్షిస్తూ సనత్ నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్. కోటా నీలిమ ఆదేశాల మేరకు అమీర్పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు బాణ సంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకొని పురవీధుల గుండా అమీర్పేట సత్యం థియేటర్ వరకు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జై కాంగ్రెస్, జై సోనియమ్మ, జై రేవంత్ రెడ్డి అంటూ పెద్దగా నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ముందుకు వెళ్లారు.

## ఎమ్మార్వో సమక్షంలో చెక్కులను అందజేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండలోని జయశంకర్ కమ్యూనిటీ హాల్ లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ శుక్రవారం ఖైరతాబాద్ ఎమ్మార్వో (ఖైరతాబాద్) ప్రేమ్ కుమార్ సమక్షంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్ (28 ), షాదీ ముబారక్ చెక్ (52) లను ఒక లక్ష నూట 16 వేల రూపాయల 80 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బోరబండ మాజీ కార్పొరేటర్ బాబా పసియుద్దిన్ సతీమణి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు హబీబా సుల్తానా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాల్లో ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించే గొప్ప పథకాలు అని ఈ పథకాల ద్వారా పేదరికం కారణంగా ఎవరూ తమ కుమార్తెల పెళ్లి విషయంలో ఇబ్బంది పడకూడదన్నదే ప్రజా పాలన ప్రభుత్వ ఉద్దేశ్యం అని అన్నారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుష్ రో సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వీరేశం (పెద్దమ్మ నగర్ బస్తీ అధ్యక్షులు) అశోక్, బండారి యాదయ్య (బంజారా నగర్ బస్తీ అధ్యక్షులు), బండారి కుమార్, రమేష్ (సాయిబాబా నగర్ బస్తీ అధ్యక్షులు) తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఆర్ఐ రాజిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్గొండలో తొలి విజయం బీజేపీదే..
### 1వ వార్డు అభ్యర్థి బి రాధ 90 ఓట్ల మెజార్టీతో ఘన విజయం...

ఏ ఎం న్యూస్ యాదగిరిగుట్ట :



యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ ఖాతా తెరిచింది. ఒకటో వార్డులో బీజేపీ అభ్యర్థి బోడ రాధ 90 ఓట్ల మెజార్టీ తో ఘన విజయం సాధించారు. పార్టీ సిద్ధాంతాలను, తనను నమ్మి ఓటు వేసిన ఓటర్లకు ఆమె మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. వార్డు అభివృద్ధియే లక్ష్యంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. రాధ విజయం సాధించడంతో బీజేపీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి.

## మున్సిపాలిటీ ఎన్నికలలో ఘన విజయం సాధించడం పట్ల
# కాంగ్రెస్ పార్టీ నాయకులు గండికోట కుమార్ హర్షం

ఏ ఎం న్యూస్ ఓయూ :



మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధించడాన్ని హర్షిస్తూ మాణికేశ్వర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గండికోట కుమార్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం మాణికేశ్వర్ నగర్ కమాన్ వద్ద బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గండికోట కుమార్, వేముల శ్రీనివాస్, మల్లికార్జున్ కొనతల నరసింహ కుమార్, వేముల గణేష్,జి కిరణ్, బోదాస్ నరసింహ, బోదాస్ ఆంజనేయులు,జి కే టీమ్ నెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కథాకథనంలో కనిపించని కెమిస్ట్రీ

### ఫర్వా లేదనిపించేలా ఫంకీ మూవీ



విష్వక్‌సేన్ వరుస సినిమాలతో అలరిస్తున్నప్పటికీ విజయం దక్కిన సినిమాలు తక్కువే. 'జాతి రత్నాలు'తో విజయాన్ని అందుకున్న దర్శకుడు కేవీ అనుదీప్ కాంబినేషన్‌లో వచ్చిన తాజా చిత్రమే 'ఫంకీ'. ఓ కొత్త దర్శకుడు. మంచి ప్రొడక్షన్స్ అనే నిర్మాణ సంస్థలో అవకాశం అందుకుని రూ.4 కోట్లలో పూర్తి చేస్తానని చెప్పి 'ఫంకీ' అనే సినిమాని మొదలు పెడతాడు. ఆ బ్జడెట్ కాస్త రూ.40 కోట్లకు చేరినా సినిమా పూర్తి కాదు. దాంతో మంచి నిర్మాత (నరేశ్) ఒత్తిడికి గురై ఆస్పత్రిలో చేరాల్సి వస్తుంది. అది తెలుసుకున్న నిర్మాత కుమార్తె చిత్ర (కయాదు లోహార్) సినిమా బాధ్యతల్ని తీసుకుంటుంది. బడ్జెట్ పెరగకుండా దర్శకుడితో మూవీ చేయిస్తానని చెప్పి, రంగంలోకి దిగుతుంది. మరి అనుకున్న బడ్జెట్‌లోనే కోమల్‌తో సినిమాని పూర్తి చేయించిందా? అది పూర్తయ్యేలోపు ఆ ఇద్దరి మధ్య ఏం జరిగిందన్నదే చిత్రకథ. కథ కంటే ఇందులో నవ్వులే కీలకమని నిర్మాత నాగవంశీ ముందే ప్రేక్షకుల్ని సిద్ధం చేశారు. ఆయన చెప్పినట్టే అనుదీప్ మార్క్ పాత్రలు, సంభాషణలు ఈ సినిమాకి కీలకం. అయితే సినిమాకి కథ కూడా అవసరమే అనే విషయాన్ని 'ఫంకీ' అడుగడుగునా గుర్తు చేస్తుంది. సరైన కథంటూ లేకపోతే మిగతా హంగులు ఎన్ని ఉన్నా అవేవీ పెద్దగా ప్రభావం చూపించవని ఈ సినిమా మరోమారు నిరూపిస్తుంది. 'జాతిరత్నాలు'తో తెలుగు ప్రేక్షకులకు ఓ కొత్త రకమైన హాస్యాన్ని పరిచయం చేశారు అనుదీప్. అమాయకత్వం నిండిన పాత్రలు చేసే అల్లరి, ఆ పాత్రలు మాట్లాడుకునే విధానం నుంచి పండిన హాస్యం ప్రేక్షకులకు గమ్మత్తుగా అనిపించింది. అప్పట్నుంచి అనుదీప్ ప్రతి సినిమానీ అదే పంథాలో తెరకెక్కిస్తున్నారు. 'ఫంకీ'లో కొన్ని సంభాషణలు మినహా మిగతావేవీ సరైన ప్రభావం చూపించవు. కథ కూడా సినిమా రంగంతో ముడిపడింది కావడంతో, సంభాషణలు సినీ పరిశ్రమ వాతావరణం గురించి అవగాహన ఉన్నవాళ్లకు అర్థమవుతాయే తప్ప సామాన్య ప్రేక్షకులకు పెద్దగా కిక్ ఇవ్వవు. అతిథి పాత్రలు ఇందులో చాలానే ఉన్నాయి. అయితే, ఒకట్రెండు మినహా మిగిలివన్నీ కూడా బలవంతంగానే అనిపిస్తాయి తప్ప, పెద్దగా కథకు అవసరం అన్నట్టుగా అనిపించవు. సినిమాల్లో భావోద్వేగాలు ప్రధానం. అలాంటి సినిమాని తెరకెక్కించే దర్శకుడిని భావోద్వేగాలు, బంధుత్వాల గురించి అసలేమీ తెలియనివాడిలా చూపించడం కూడా అంతగా కుదరలేదు. కథానాయిక పాత్ర సినిమాలో కీలకం. చాలా సన్నివేశాల్లో ఆమె కనిపిస్తూ, అందంతో కట్టిపడేస్తుంది. కానీ ఆ పాత్ర మాత్రం కథపై పెద్దగా ప్రభావమే చూపించదు. నరేశ్, సంపత్‌రాజ్... ఇలా మరికొన్ని పాత్రలు మినహా మిగిలిన వారికి పెద్దగా ప్రాధాన్యం లేదు. అనుదీప్ బలం ఆయన మార్క్ సంభాషణలే. ఇందులోనూ అవే పనిచేశాయి. ఇందులోనూ ఓ కథ ఉందని అప్పుడప్పుడూ అనిపించినా, ఆ వెంటనే ఆగిపోయిన సినిమాలా కథ కూడా అక్కడే ఉంటుంది తప్ప ఎంతకీ ముందుకు సాగదు. పతాక సన్నివేశాల్లో నాయకానాయికలు ఒకరికొకరు ప్రేమని వ్యక్తం చేసుకోవడం, కథానాయకుడికీ, తల్లికీ మధ్య తీర్చిదిద్దిన భావోద్వేగాలు సినిమాకి కీలకం. విష్వక్‌సేన్ తన పాత్రని బాగా అర్థం చేసుకుని అందులో ఒదిగిపోయే ప్రయత్నం చేశారు. భీమ్స్ స్వరపరిచిన పాటలు బాగున్నాయి. చిత్రీకరణ కూడా మెప్పిస్తుంది. విజువల్స్ నాణ్యంగా ఉన్నాయి. అనుదీప్ ఇదివరకు తీసిన 'జాతిరత్నాలు' ఒక ప్రత్యేకమైన చిత్రంగా నిలిచింది.

## ఓటీటీలోనూ మనశంకర వరప్రసాద్ గారు దూకుడు




చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'మన శంకరవరప్రసాద్ గారు' థియేటర్‌లలో సందడి చేసి రికార్డులు సృష్టించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీలోనూ హవా చూపిస్తోంది. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం నెల రోజుల తర్వాత ఫిబ్రవరి 11న జీ5 వేదికగా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. అక్కడ కూడా ఒక్క రోజులోనే రికార్డును సృష్టించింది. ఏకంగా 24 గంటల్లో 200 మిలియన్ల మినిట్స్‌ను సొంతం చేసుకుంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ఇది ఓ కొత్త రికార్డ్ అని సంస్థ జి5 సంస్థ వెల్లడించింది. థియేటర్‌లోనే కాదు.. ఓటీటీలోనూ మరిన్ని రికార్డులు తన ఖాతాలో వేసుకోవడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా రూ.375 కోట్లు వసూలు చేసి చిరు కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల లిస్ట్‌లో చేరింది. ఈ విజయంపై చిరంజీవి గతంలో మాట్లాడారు. 'వెండితెర మీద నన్ను చూడగానే మీరు వేసే విజిల్స్, చప్పట్లే నన్ను నడిపించే శక్తి. రికార్డులు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ, మీరు నాపై కురిపించే ప్రేమ మాత్రం శాశ్వతం' అని అన్నారు. నయనతార హీరోయిన్‌గా కనిపించిన ఈ చిత్రంలో వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించి నవ్వులు పూయించారు.

## రణ్‌వీర్ సింగ్‌కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు



బాలీవుడ్ ప్రముఖ నటుడు రణ్‌వీర్ సింగ్ కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు వచ్చాయి. రణ్‌వీర్‌ను, అతడి దగ్గర పనిచేస్తున్న వారినీ చంపేస్తానని బిష్ణోయ్ అనుచరుడి పేరుతో ఓ దుండగుడు హెచ్చరించాడు. ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టిని కూడా ఇదే తరహాలో బెదిరించాడు. ఈ మేరకు వాట్సాప్‌లో ఓ ఆడియో సందేశం పంపించినట్లు సమాచారం. ఈ బెదిరింపు సందేశంతో బాలీవుడ్ లో కలకలం రేగుతోంది. తనను తాను బిష్ణోయ్ అనుచరుడిగా పేర్కొంటూ హ్యారీ బాక్సర్ అనే వ్యక్తి ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. తన డిమాండ్లను అంగీకరించకపోతే ఆ సెలెబ్రిటీలతోపాటు వారి సిబ్బందినీ హత్య చేస్తామని హెచ్చరించాడు. భవిష్యత్తులో ఏడు తరాలకు గుర్తుండి పోయేలా హత్య జరుగుతుందని వార్నింగ్ ఇచ్చాడు. 'రణ్‌వీర్ సింగ్.. భవిష్యత్తులో ఏడు తరాలకు గుర్తుండిపోయేలా నిన్ను హత్య చేస్తాం. నువ్వు మా బెదిరింపులను లెక్క చేయకపోగా మిగతా వారికీ ఉచిత సలహాలు ఇస్తున్నావు. పోలీసులకు ఫిర్యాదు చేసేలా వారిని ప్రోత్సహిస్తున్నావు. నువ్వు కూడా ఓ కంప్లెయింట్ చేసినట్టున్నావు. పర్వాలేదు. ఇక నీకు మామూలుగా చెప్పం. నీ దగ్గర ఎవరెవరు పనిచేస్తున్నారు.. వారు ఎప్పుడు వస్తారు, ఎప్పుడు వెళతారు..? వారి కుటుంబాలు ఎక్కడ ఉంటున్నాయనే వివరాలు మొత్తం మా దగ్గర ఉన్నాయి. వారితో మొదలు పెడతాం. ఒక్కొక్కరినీ టార్గెట్ చేసి చంపేస్తుంటే అప్పుడు నీకు తెలిసివస్తుంది. నీకు ఇంకా టైమ్ ఉంది. హత్యలు మొదలయ్యేలోపే మేలుకో' అంటూ దుండగుడు తన ఆడియో సందేశంలో బెదిరించాడు. దర్శకుడు రోహిత్ శెట్టికి కూడా ఇది వర్తిస్తుందని అన్నాడు.

# ఓటిటిలో కాదు..నేరుగా థియేటర్లకే

### మార్చి 6న సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని విడుదల




నటుడు శివాజీ వరుస చిత్రాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన స్వీయ నిర్మాణంలో శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందిన తాజా చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' విడుదల విషయంలో ఆసక్తికర మలుపు చోటుచేసుకుంది. మొదట ఈ సినిమాను నేరుగా ఓటీటీలో విడుదల చేయాలని నిర్ణయించిన చిత్రబృందం, చివరి నిమిషంలో థియేట్రికల్ రిలీజ్ వైపు మళ్లింది. ఈ చిత్రంలో శివాజీకి జోడీగా సీనియర్ నటి లయ నటించారు. ప్రారంభంగా ఈ సినిమానుఈటీవీ విన్ వేదికగా ఫిబ్రవరి 12 నుంచే స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రకటించారు. అందుకు అనుగుణంగా ప్రమోషన్లు కూడా నిర్వహించారు. అయితే ట్రైలర్‌కు వచ్చిన స్పందన, ప్రేక్షకుల ఆసక్తి దృష్ట్యా చిన్న తెరపై కాకుండా ముందుగా వెండితెరపైకి తీసుకురావాలనే నిర్ణయానికి మేకర్స్ వచ్చారు. దీంతో ఇప్పుడు ఈ చిత్రాన్ని మార్చి 6న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. 'వచ్చే నెల 6న థియేటర్స్‌లో కలుద్దాం' అంటూ శివాజీ సోషల్ మీడియాలో పోస్టు చేయడం ద్వారా ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ప్రేక్షకుల డిమాండ్ మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. ఇక ఈ సినిమాకు సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించగా, రోహన్, ప్రిన్స్, అలీ, ధనరాజ్, ఇమ్మాన్యుయేల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. సంగీతాన్ని రంజిన్ రాజ్ అందించారు. నటుడు, నిర్మాత బండ్ల గణెళిష్ ప్రత్యేకంగా 'పాయా పాయా' పాటను రూపొందించడం ఈ చిత్రానికి మరింత హైలైట్‌గా నిలిచింది. మొదట ఓటీటీ రిలీజ్‌గా ఎ÷-లాన్ చేసిన ఈ సినిమా, ఇప్పుడు థియేట్రికల్ రిలీజ్‌తో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి. ప్రేక్షకుల్లో ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొనడంతో ఈ ట్విస్ట్ సినిమాపై మరింత హైప్ తీసుకొచ్చిందని చెప్పాలి.

## Mana Cinemalu



## మెగాస్టార్ మనవళ్లకు నామకరణం


### శివరామ్, అన్విరదేవిగా వెల్లించిన చిరు



మెగాస్టార్ చిరంజీవి ఇంట మరోసారి పండగ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఇటీవల తనయుడు రామ్ చరణ్ ఉపాసన దంపతులు కవల పిల్లలకు జన్మనివ్వగా.. ఈ పిల్లలకు నామకరణ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుక అనంతరం మెగాస్టార్ చిరంజీవి స్వయంగా తన మనవడు, మనవరాలి పేర్లను సోషల్ మీడియా వేదికగా ప్రకటిస్తూ ఆ పేర్ల వెనుక ఉన్న లోతైన అర్థాన్ని అభిమానులతో పంచుకున్నారు. మెగా కవలలకు శివరామ్ కొణిదెల, అన్వీర దేవి కొణిదెల అనే పేర్లను ఖరారు చేసినట్లు ఆయన వెల్లడించారు. మనువడికి పెట్టిన 'శివ రామ్' అనే పేరు రెండు గొప్ప వ్యక్తిత్వాల కలయిక అని చిరంజీవి వివరించారు. తన అసలు పేరు శివ శంకర వరప్రసాద్‌లోని 'శివ' అనే పదం అంతర్గత శక్తికి, ఆధ్యాత్మికతకు ప్రతీక అయితే, రామ్ చరణ్‌లోని 'రామ్' అనే పదం ధర్మానికి, కరుణకు చిహ్నమని పేర్కొన్నారు. అలాగే మనవరాలికి పెట్టిన 'అన్వీర దేవి' అనే పేరు దైవిక శక్తికి రూపమని, కనకదుర్గమ్మ తల్లి దీవెనలతో పెట్టిన ఈ పేరు భయం లేని తనాన్ని, అచంచలమైన ధైర్యాన్ని సూచిస్తుందని ఆయన తెలిపారు. అపరిమితమైన ఆనందంతో ఈ పేర్లను ప్రకటిస్తున్నామని, కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న ఈ చిన్నారులకు అందరి దీవెనలు ఉండాలని చిరంజీవి ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది.

## తమ్ముడి హల్దీ వేడుకను మిస్ అయ్యా

### ఇన్‌స్టాలో అల్లు అర్జున్ పోస్ట్



అల్లు అర్జున్ తమ్ముడు, టాలీవుడ్ హీరో అల్లు శిరీష్ త్వరలోనే ఒక ఇంటివాడు కాబోతున్న విషయం తెలిసిందే. గత కొద్దిరోజులుగా అల్లు వారి ఇంట్లో పెళ్లి సందడి మొదలవ్వగా, తాజాగా జరిగిన శిరీష్ హల్దీ వేడుక సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే తన తమ్ముడి జీవితంలోని ఈ ముఖ్యమైన ఘట్టానికి అన్న అల్లు అర్జున్ హాజరుకాలేకపోయాడు. ప్రస్తుతం అట్లీ సినిమా షూటింగ్ పనుల్లో దేశం వెలుపల బిజీగా ఉండటం వల్లే బన్నీ ఈ వేడుకకు దూరంగా ఉండాల్సి వచ్చిందని తెలుస్తోంది.ఈ క్రమంలోనే అల్లు అర్జున్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక ఎమోషనల్ పోస్ట్ షేర్ చేశారు. తమ్ముడి హల్దీ ఫోటోను పోస్ట్ చేస్తూ.. 'ఐ మిస్డ్ బీయింగ్ హియర్' అంటూ తన ఆవేదనను వ్యక్తపరిచారు. శిరీష్ తన చిరకాల స్నేహితురాలు నయనికాను వివాహం చేసుకుంటున్న నేపథ్యంలో, ఈ జంటకు బన్నీ తన ప్రేమపూర్వక ఆశీస్సులు అందజేశారు. బన్నీ లేకపోయినా ఆయన భార్య స్నేహ రెడ్డి, పవన్ కళ్యాణ్ భార్య అన్నా లెజినోవా, రామ్ చరణ్ సతీమణి ఉపాసన తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. హల్దీ వేడుకను మిస్ అయినప్పటికీ, త్వరలో జరగబోయే గ్రాండ్ వెడ్డింగ్‌కు మాత్రం అల్లు అర్జున్ తప్పకుండా హాజరవుతారని కుటుంబ వర్గాలు చెబుతున్నాయి.

